## పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు

● కలెక్టర్ అనురాగ్ జయంతి వెల్లడి

కలెక్టరేట్, నవంబర్ 9: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సాధారణ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఈనెల 30న (గురువారం) రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు వేతనంతో కూడిన ప్రభుత్వ సెలవును ప్రకటిస్తూ ప్రభుత్వం రాజపత్రాన్ని జారీ చేసిందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. ప్రభుత్వ వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించినందున రాజన్నసిరిసిల్ల జిల్లా పరిధిలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని జిల్లాలో వంద శాతం ఓటింగ్ జరిగేలా సహకరించాలని పిలుపునిచ్చారు.

## లక్షకుపైగా మెజార్టీ రావాలని పూజలు



వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రజాప్రతినిధులు,నేతలు

సిరిసిల్ల రూరల్, నవంబర్ 9: మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ సారే కావాలని, మంత్రి కేటీఆర్‌కు లక్షకుపైగా మెజార్టీ రావాలని తంగళ్లపల్లి మండలం తాడూరులోని వేణుగోపాలస్వామి ఆలయంలో గురువారం సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పూజలు చేశారు. ఇక్కడ ఎంపీపీ పడిగెల మానస, మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సర్పంచు సురభి సరిత, ఎంపీటీసీలు ములిగే దుర్గాప్రసాద్, కోడి అంతయ్య, సురభి నవీన్‌రావు, మీస రాములు, పడిగెల రాజు, మీరాల భాస్కర్ యాదవ్ ఉన్నారు.

## జిల్లా కోర్టులో న్యాయ సేవా దినోత్సవం



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత

గాంధీ చౌక్, నవంబర్ 9: పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత తెలిపారు. స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో న్యాయ సేవాధికార దినోత్సవం సందర్భంగా గురువారం ఏర్పాటు చేసుకున్న అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. పేదలు, దివ్యాంగులు, మహిళలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా న్యాయ శాఖ ఉద్యోగులు పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ, జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడి లక్ష్మణ్, లోక్ అదాలత్ మెంబర్ చింతోజు భాస్కర్, న్యాయవాదులు, ఉద్యోగులు, కక్షిదారులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 9: వరిధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చూడాలని ఆర్డీవో శ్రీనివాస్‌రావు అధికారులకు సూచించారు. గురువారం మండలకేంద్రంతో పాటు హరిదాస్‌నగర్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఇక్కడ ఏపీఎం మల్లేశం, ఐకేపీ సిబ్బంది ఉన్నారు.



ఎల్లారెడ్డిపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు



గంభీరావుపేట: లింగన్నపేటలో కేటీఆర్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి



ముస్తాబాద్‌లోని చికెన్ సెంటర్‌లో ప్రచారం చేస్తున్న నవాజ్

# సంక్షేమ పథకాలను చూసి ఆశీర్వదించాలి

● రామన్నకు లక్షకు పైగా మెజార్టీ అందించాలి

● గ్రామగ్రామాన మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం




ఎల్లారెడ్డిపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు

గంభీరావుపేట, నవంబర్ 9: పేదల అభ్యున్నతికి కృషి చేస్తూ ఆదర్శంగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను స్వాగతిస్తూ మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని లింగన్నపేటలో గురువారం మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కమలాకర్‌రెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్ సారథ్యంలో సీఎం కేసీఆర్ అమలు చేసిన ఆయా పథకాలు, కొత్త మ్యానిఫెస్టోపై లబ్ధిదారులకు వివరిస్తూ మంత్రి కేటీఆర్‌కు ఓటేసి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బిల్లా గోపాల్, కేటీఆర్ సేన యూత్ సభ్యులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 9: మండల కేంద్రంలోని కేసీఆర్ కాలనీలో(డబుల్‌బెడ్రూంలు) గురువారం పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ నేవూరి మమతారెడ్డి ప్రచారం చేశారు. గొల్లపల్లిలో ఏఎంసీ మాజీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీలు పందిల్ల నాగరాణి, ఎగ్గం దుల అనసూయ, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, నవంబర్ 9: సిరిసిల్ల ఎమ్మెల్యేగా మంత్రి కేటీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని, అభివృద్ధి ప్రదాతకు లక్షకుపైగా మెజార్టీ కానుకను అందిద్దామని సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పిలుపునిచ్చారు. గురువారం తంగళ్లపల్లి మండలం తాడూరులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్‌రాజన్న, స్థానిక నేతలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సురభి సరిత, ఎంపీటీసీలు ములిగే దుర్గాప్రసాద్, కోడి అంతయ్య, పడిగెల రాజు, మీరాల భాస్కర్‌యాదవ్, మీస రాములు, సురభి నవీన్‌రావు, అంజి ఉన్నారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బండిజగన్ ఆధ్వర్యంలో, అలాగే ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి ఆధ్వర్యంలో పలు వార్డుల్లో , అంకిరెడ్డిపల్లెలో ఏఎంసీ మాజీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, పార్టీ నేతలు ఓట్లు అభ్యర్థించారు. కస్బెకట్కూర్, లక్ష్మీపూర్, మండెపల్లి, బద్దెనపల్లిలో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పడిగెల మానస, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అంకారపు రవీందర్, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, పార్టీ తంగళ్లపల్లి పట్టణాధ్యక్షుడు బండి జగన్, క్యారం జగత్, ఎండీ హమీద్, రంగు ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ సద్ద రోజ, కందుకూరి రామాగౌడ్, రెడ్డి పరశురాములు, వెంగళ రమేశ్, నేరేళ్ల అనిల్‌గౌడ్, భానుమూర్తి, భాస్కర్, జవహర్‌రెడ్డి, నల్లగొండ ప్రవీణ్, మల్లారపు నరేశ్, ప్రభాకర్, అర్కుటి మహేశ్ ప్రచారం నిర్వహించారు.

ముస్తాబాద్, నవబంర్ 9: అభివృద్ధి చేసే నాయకుడికే పట్టం కట్టాలని మండల నాయకులు ఓటర్లకు పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పార్టీ ఇన్‌చార్జిలు, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలతో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం మంత్రి కేటీఆర్ నామినేషన్ కార్యక్రమానికి 200 మంది కార్యకర్తలతో వివిధ వాహనాల్లో జిల్లా కేంద్రానికి తరలి వెళ్లారు. ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, సహకార సంఘం అధ్యక్షులు తన్నీరు బాపురావు, రాజేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మేరుగు యాదగిరిగౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సర్పంచు గాండ్ల సుమతి, సెస్ మాజీ డైరెక్టర్ విజయ రామారావు, డాక్టర్ చంద్రశేఖర్‌రావు, జెల్ల వెంకటస్వామి, చిట్నేని అంజన్‌రావు, సీహెచ్ నర్సింగరావు, నర్సింహరెడ్డి, సర్వర్ పాషా, కొమ్ము బాలయ్య, సంతోష్‌రావు, చెవుల మల్లేశ్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల అంజయ్య, రమేశ్‌రెడ్డి, మట్టరాణి, దబ్బెడ రేణుక, కుర్ర సావిత్రి నామినేషన్‌కు తరలివెళ్లారు.



సిరిసిల్ల రూరల్ : తంగళ్లపల్లి మండలం తాడూరులో ఇంటింటా ప్రచారం చేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రజాప్రతినిధులు, నేతలు



నామినేషన్ కార్యక్రమానికి మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా వచ్చిన ముస్తాబాద్ బీఆర్ఎస్ నాయకులు





రామన్న నామినేషన్‌కు మద్దతుగా ముస్తాబాద్ నుంచి సిరిసిల్లకు తరలిన నాయకులు